## ఆదివాసుల సమస్యలు పరిష్కరించాలి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 8 : జిల్లాలో ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని జాగో మేలుకో ఆదివాసీ పర్ధాన్ సమాజ్ అధ్యక్షుడు సిడాం రాంకిషన్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్‌లో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థులు పాయల్ శంకర్, సోయం బాపురావ్, ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మా బొజ్జు తరపున ప్రచారం చేయడం జరిగిందన్నారు. గెలిచిన వారు ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఆదివాసీ పర్ధాన్ సమాజ్ నాయకులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న జిల్లా నాయకుడు జగన్ సింగ్

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 8 : ఆదిలాబాద్‌లోని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో నాయకులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. జిల్లా నాయకుడు జగన్‌సింగ్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అకాల వర్షాలతో పత్తి, తొగరి,సోయాబీన్ పంటలు దెబ్బతిన్నాయన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సాయికుమార్, వినోద్, అశోక్, రవీందర్, నితిన్, రవి పాల్గొన్నారు.

## అనుమతి లేనిది పత్తి కొనుగోలు చేయద్దు

ఎదులాపురం, డిసెంబర్ 8 : ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టప్రకారం అనుమతి లేకుండా పత్తి కొనుగోళ్లు చేయరాదని ఆదివాసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఆత్రం వినోద్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవనంలో సమావేశం నిర్వహించారు. రూరల్ మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో కొందరు దళారులు ఎటువంటి లైసెన్ లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్నారు. ఆదివాసీలను మోసం చేసి అతి తక్కువ ధరకే వారి దగ్గర నుంచి తీసుకొని అక్రమాలకు పలుపాడుతున్నారన్నారు. ఈ సమావేశంలో పీవైఎల్ జిల్లా కార్యదర్శి కుమ్ర అశోక్, పీడీఎస్‌యూ నాయకులు జంగు, మెస్రం సుభాష్, సాయిరాం, భీంరావ్, నాగోరావ్, ప్రశాంత్, రాకేశ్ పాల్గొన్నారు.

# ఆశాజనకంగా యాసంగి పంటలు

- ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో పెరిగిన సాగు విస్తీర్ణం
- పెట్టుబడి తక్కువ.. దిగుబడి ఎక్కువ


సిరికొండలో సాగు చేస్తున్న శనగ పంట

ఇచ్చోడ, డిసెంబర్ 8 : వానకాలం సాగు చేసిన పత్తి ఒక్క కాపుకే ఎండిపోయింది. ఆడపదడపా రెండో కాపు వచ్చినా.. అది పెట్టుబడులకు కూడా సరిపోవడం లేదు. పత్తి దిగుబడి గణనీయంగా పడిపోవడంతో ఉన్న పంటను తొలగించేస్తున్నారు. జూన్, జూలైలో అధిక వర్షాలు కురవడంతో పత్తి, సోయా పంటలు వరదలకు కొట్టుకుపోయాయి. కొన్ని చోట్ల పంటలు దెబ్బతినడంతో యాసంగిలో ఎక్కువగా మొక్కజొన్న సాగు చేస్తున్నారు.

**సాగుకు ఆసక్తి..**

ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో ఈసారి సాగవుతున్న యాసంగి పంట వివరాలను వ్యవసాయాధికారులు సేకరించారు. అధికారుల లెక్కల ప్రకారం సిరికొండ మండలంలో 6 వేల హెక్టార్లలో శనగ, 1300 హెక్టార్లలో మొక్కజొన్న, ఇచ్చోడ మండలంలో మొక్కజొన్న 10 వేల హెక్టార్లు, శనగ 7 వేల హెక్టార్లలో సాగు చేస్తున్నారు. దీంతో పాటు మొక్కజొన్న వెయ్యి హెక్టార్లలో పంట సాగు చేపట్టగా యాసంగికి మరో వెయ్యి హెక్టార్లు వేయవచ్చని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు.


ఇంద్రవెల్లి: ఏపుగా పెరిగిన మొక్కజొన్న పంట

ఇంద్రవెల్లి, డిసెంబర్ 8 : మండల రైతులు యాసంగిలో సాగు చేసిన పంటలు ఆశాజనకంగా ఉంది. రైతులు శనగ, మొక్కజొన్న, గోధుమ, జొన్న పంటలు సాగు చేస్తున్నారు. వానకాలంలో సాగు చేసిన పత్తి పంట అంతగా దిగుబడి రాక, సరైన ధర లేకపోవడంతో తీవ్ర నష్టం జరిగిందని పలువురు రైతులు తెలుపుతున్నారు. ప్రస్తుతం యాసంగి పంటలపైనే ఆశలు ఉన్నాయని పేర్కొన్నారు. ఏపుగా పెరిగిన పంటలను చూసి రైతులు మురిసిపోతున్నారు.

### శనగ, మొక్కజొన్న పండిస్తున్నా



నాకున్న ఆరు ఎకరాలలో మొక్కజొన్న రెండెకరాలు, శనగ నాలుగెకరాల్లో యాసంగి పంట సాగు చేస్తున్న. ప్రస్తుతం యాసంగిలో కాకతీయ చెరువులో నీరు ఉండడంతో రెండు పంటలను సాగు చేస్తున్న. ప్రస్తుతానికి శనగ, మొక్కజొన్న పంటలు ఆశాజనకంగా ఉన్నాయి.

**- గోర్బండ్ సదానంద్, యువ రైతు, సిరికొండ**

### సాగు పెరిగింది



ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో గతేడాది కంటే ఈ సంవత్సరం మొక్కజొన్న, శనగ పంట సాగు పెరిగింది. ప్రస్తుతం పంట వివరాలను సేకరిస్తున్నాం. యాసంగి పంటలు పెరిగే అవకాశం ఉన్నాయి. ఈ సారి శనగ, మొక్కజొన్న ఇతర పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. రైతులు పంటలకు సంబంధించి చీడపీడలు వస్తే వ్యవసాయాధికారిని సంప్రదించాలి.

**- కైలాస్, మండల వ్యవసాయాధికారి, ఇచ్చోడ**

## మహిళలపై హింసను అరికట్టాలి


కేజీబీవీలో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న యశోద

ఇంద్రవెల్లి, డిసెంబర్ 8 : మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త యశోద అన్నారు. శుక్రవారం ముత్నూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల, హీరాపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సఖీ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న మానసిక, ఆర్థిక పరమైన వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, వారు ఆర్థికంగా వాళ్ళ కాళ్లపై నిలబడేలా తయారు కావాలన్నారు. బాల్య వివాహాలు, గృహ హింసచట్టం, సఖీ కేంద్రం సేవలు, సైబర్‌క్రైమ్‌తో పాటు పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సఖీ కేంద్రం సిబ్బంది లావణ్య, నాగమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ఎదులాపురం, డిసెంబర్ 8 : ఆదిలాబాద్‌లోని ఓక్లే ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో నల్గొండలో నిర్వహించే పోటీలకు పాఠశాలకు చెందిన రాఖోండే ఆయుష్, చౌహాన్ హర్షవర్ధన్, మహ్మద్ శుజ్జుద్దీన్, బండివార్ సాయిచరణ్ ఎంపికయ్యారు. వీరిని శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ బిన్నికౌర్ అహ్లువాలియా అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించి జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు.


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ బిన్నీకౌర్ అహ్లువాలియా

## 24న అరుణాచలం గిరికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 8 : పౌర్ణమి రోజున అరుణాచలం గిరి ప్రదక్షిణ చేసే భక్తుల సౌకర్యార్థం బస్సు సర్వీసును అందుబాటులో ఉంచనున్నట్లు ఆర్టీసీ డీఎం కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఇటీవల జిల్లాకేంద్రం నుంచి అరుణాచలం వరకు బస్ సర్వీస్‌ను కేటాయించగా ప్రయాణికుల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. ఈనెల 24న ఆదిలాబాద్ డిపో నుంచి అరుణాచలం గిరికి బస్సు ప్రారంభమవుతుందని వివరించారు.

## గోపాల కృష్ణ విగ్రహ ప్రతిష్ఠాపన

తాంసి, డిసెంబర్ 8: మండల కేంద్రంలోని శ్రీ రామేశ్వరాలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోపాల కృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. శుక్రవారం వేకువజామున యాదవులు, గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలతో హోమం నిర్వహించారు. అనంతరం భక్తులు భజనలు కీర్తనలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న- రత్న ప్రకాశ్, యాదవ సంఘం సభ్యులు శరత్ యాదవ్, రామన్న యాదవ్, రాకేశ్ యాదవ్, సుధాకర్ యాదవ్, సురేశ్ యాదవ్, సుందర సత్సంగం సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 8 : మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీపీఐ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కమిషనర్ శైలజను కోరారు. ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ముడుపు ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో కమిషనర్‌ను గురువారం కలిసి వినతిపత్రం ఇచ్చారు.

## దళారులపై చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 8: ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో కొందరు దళారులు ఎటువంటి లైసెన్స్ లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్నారని, వారిపై వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు సాయికుమార్ కోరారు సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 8 : ఆదిలాబాద్‌లోని రిమ్స్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రిమ్స్, కలెక్టర్ చౌక్, సప్తగిరి కాలనీ, ఓల్డ్ హౌసింగ్ బోర్డ్, కైలాస్ నగర్, టీచర్స్ కాలనీ, సంజయ్ నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

बैंक ऑफ इंडिया బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI ఆదిలాబాద్ శాఖ
ఇం.నం. 4-3-5, సినిమా రోడ్, భోక్తాపూర్, ఆదిలాబాద్-504001.

**స్వాధీనతా ప్రకటన [రూల్-8(1) చూడండి] {స్థిరాస్తి కొరకు}**

దిగువ సంతకందారు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీతలు శ్రీ జాఫర్ ఖాన్ తండ్రి శ్రీ అహ్మద్ ఖాన్,** నివాసం: డి.నం. 4-9-109/6, రిక్షా కాలనీ, ఆదిలాబాద్, తెలంగాణ-504001 & **శ్రీ షంషుద్దీన్ మహమ్మద్ అల్తమాష్ తండ్రి శ్రీ గులామ్ రియాజ్ అహ్మద్,** నివాసం: ఇం.నం. 1-3-183, శాంతినగర్, ఆదిలాబాద్, తెలంగాణ-504001 మరియు హామీదారు **శ్రీమతి అఫ్రీన్ జాఫర్ ఖాన్ భర్త శ్రీ జాఫర్ ఖాన్,** నివాసం: ఇం.నం. 4-9-109/6, రిక్షా కాలనీ, ఆదిలాబాద్, తెలంగాణ-504001 వారికి 05-06-2023 తేదీగల డిమాండ్ నోటీసును జారీచేసి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 15,37,585.79 (పదిహేను లక్షల ముప్పై ఏడువేల ఐదు వందల ఎనభై ఐదు రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే)** తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతున్నారు.

ఋణగ్రహీత బకాయిని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ దిగువ ఇందులో వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **7 డిసెంబర్ 2023**న స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **రూ. 14,87,585.79** మరియు దానిపై వడ్డీ మొత్తం కొరకు బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలసిందిగా ఋణగ్రహీతకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**

**శ్రీ జాఫర్ ఖాన్ & శ్రీ షంషుద్దీన్ మహమ్మద్ అల్తమాష్** పేరున ఉండి తెలంగాణ-504001, ఆదిలాబాద్, రిక్షాకాలనీ, బ్లాక్ నం.4, వార్డ్ నం.4 వద్దగల విస్తీర్ణం 123.46 చ.గజాలు=1111.17 చ.అడుగులు= 103.36 చ.మీటర్లు, డి.నం. 4-4-24/2/2 కలిగిన నివాస ఆస్తి మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** షేక్ మహబూబ్ ఇల్లు, **దక్షిణం:** షేక్ తాజుద్దీన్ ఖాళీ భూమి మరియు మెయిన్ రోడ్ వెళ్ళే కామన్ వే, **తూర్పు:** సబ్ కోర్ట్ ఆదిలాబాద్ ప్రహరీగోడ, **పడమర:** అహ్మద్ ఇల్లు.

**తేది: 07-12-2023, ప్రదేశం: ఆదిలాబాద్** **అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా**